بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ  نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ  وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 22.07.2022 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) కాలములో జరిగిన యమామ యుద్ధములో అనుచరుల గొప్ప త్యాగముల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 22.07.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలములో ఈరానీయులకు విరుద్ధంగా జరిగిన చర్యల ప్రస్తావన నేడు జరుగును.

ఈ కోణములో ఒక యుద్ధము జరిగినది. దానిని జాతుస్సలాసిల్ లేదా కాజిమ యుద్ధము అని అందురు. ఈ యుద్ధము హిజ్రి 12వ సం॥లో పవిత్ర ముహర్రమ్ నెలలో జరిగినది. ఈ యుద్ధము మూడు పేర్లతో ఖ్యాతి చెందినది. అనగా జాతుస్సలాసిల్ యుద్ధము, కాజిమ యుద్ధము, హఫీర్ యుద్ధము. ఈ యుద్ధమును జాతుస్సలాసిల్ అనగా గొలుసుల యుద్ధమని ఎందుకంటారనగా అరబిలో సిల్సిలహ్ అనగా గొలుసు. సిల్సిలహ్ ఏకవచనం కాగా సలాసిల్ బహువచనము. తమలోని ఎవరైనా పారిపోకూడదని ఈ యుద్ధములో ఈరానీ సైనికులు తమను తాము గొలుసులతో బంధించుకొనిరి. ముస్లిముల సైన్యములో 18 వేల మంది సైనికులుండిరి. సైన్యాధ్యక్షులుగా హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) సేవలందించిరి. ఈరానీయుల తరపున వంశము, గౌరవము, మర్యాదలో ఈరాన్ నాయకులందరి కంటే ఉత్తముడైన ఇక్కడి పాలకుడు హుర్‌ముజ్ యుండెను. ఈరానీయుల దృష్టిలో అతని వైభవము చాలా గొప్పగా వుండెను. కాని ఇరాఖ్ సరిహద్దు ప్రాంతములో నివాసముండే అరబ్‌లు ఇతనిని ద్వేషముతో చూసేవారు. ఎందుకనగా అతడు వీరిపై సరిహద్దు నాయకులందరికంటే ఎక్కువ కఠినత్వము, దౌర్జన్యమునకు పాల్పడే వాడు. ముస్లిమేతరులైన అరబ్‌ల ద్వేషము ఎంత వరకు పెరిగి వుండెననగా ఒక వ్యక్తి దుష్టత్వము, దుష్ట స్వభావము, దుర్బుద్ధి, హింసలను ప్రస్తావిస్తు హుర్‌ముజ్ పేరును సామెతగా పేర్కొనేవారు. యమామా నుండి బయలు దేరే ముందు హుర్‌ముజ్ పేరున హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ ఒక ఉత్తమరము వ్రాసిరి. ఉత్తరము అందిన తర్వాత అతడు అర్‌దషీర్‌షాహ్ కిస్రాకు దీని సమాచారము అందించెను. అనంతరం తన సైన్యములను సమాకూర్చుకొని వేగంగా ప్రయాణించే ఒక సైనిక బృందమును తీసుకొని హజ్రత్ ఖాలిద్‌ను ఢీకొనుటకు కాజిమ చేరుకొనెను. కాని అతడు వారి (రజి)ని ఈ మార్గములో పొందలేదు. ముస్లిముల సైన్యము హఫీర్‌లో గుమికూడుతున్నట్లు అతనికి తెలిసెను. కావున అతడు తిరిగి హఫీర్ చేరుకొనెను. హుర్‌ముజ్ హఫీజ్ చేరుకోగానే సైన్యమును వరుసలలో నిలబట్టెను. తన కుడి ఎడమలో ఇద్దరు సోదరులు ఖుబాజ్, అనూషజాన్‌ను నియమించుకొనెను. ఇలాగే ఈరానీయులు తమలోని ఎవరైనా పారిపోకుండా వుండుటకు తమను తాము గొలుసులతో బంధించుకొనిరి. హుర్‌ముజ్ హఫీర్

చేరుకున్నట్లు హ॥జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్‌కు తెలియగా వారు తమ సైన్యమును తీసుకొని కాజిమ వైపు తిరిగిరి. ఈ విషయము హుర్ముజ్‌కు తెలియగా అతడు వెంటనే కాజిమ వైపు బయలు దేరి అక్కడ విడిది చేసెను. ముస్లిం పాదచారుల సైన్యము ముందుకు వెళ్తూ శత్రువుపై దాడి చేసెను. ఇరువైపుల యుద్ధము మొదలైనప్పుడు అల్లాహ్ తఆలా ఒక మేఘమును పంపెను. ముస్లిముల వరుసల వెనుక వర్షము పడెను. తద్వారా వీరికి కొంత శక్తి లభించెను.

తన రక్షణ బృందముతో హుర్ముజ్ ఇట్లనెను. ఒంటరిగా పోరాడాలని నేను హ॥జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్‌కు సవాలు విసురుతాను. ఇంతలో మీరు అకస్మాత్తుగా రహస్యముగా వారిపై దాడి చేయండి. అనంతరం అతడు స్వయంగా మైదానములో దిగి వారిని (రజి) పోటీకి రావాలని అనెను. వారు (రజి) నడుచుకొంటూ అతని వైపు వెళ్ళిరి. ఇద్దరు పోటీ పడిరి. తర్వాత హుర్ముజ్‌ను వారు లాగిరి. బదులుగా అతని రక్షణ బృందము మోసమునకు పాల్పడుతు వారి (రజి)పై దాడి చేసెను. వారిని చుట్టుముట్టిరి. అయినను వారు హుర్ముజ్‌ను హతమార్చిరి. హ॥జ్రత్ ఖాఖా బిన్ అమర్ (రజి) ఈరానీయుల ఈ కుట్రను చూడగానే అతని రక్షణ బృందముపై దాడి చేసిరి. వారిని చుట్టుముట్టి వారినందరిని హత్య చేసిరి. ఈరానీయులకు ఘోర ఓటమి ఎదురయ్యెను. వారు పారి పోయిరి. పారిపోయిన వారిలో ఖుబాజ్, అనూషజాన్ కూడ వుండిరి. యుద్ధము ముగిసిన తర్వాత శత్రువుల సామాగ్రిని హ॥జ్రత్ అబూబక్ర్ (రజి) వద్దకు పంపిరి. హుర్ముజ్ ధరించే టోపీ వజ్రములో తయారు చేయబడినందున ఒక లక్ష దిర్హమ్‌ల ధర పలికెను. ఆ టోపీ హ॥జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ కు బహుకరించబడెను.

అనంతరం అబ్ల యుద్ధ ప్రస్తావన గలదు. ఇది హి॥జ్రి 12వ సం॥లో జరిగినది. హ॥జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్‌ను హ॥జ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లు ఆదేశించి వుండిరి. ఇరాఖ్‌లో యుద్ధమును అబ్ల నుండి ప్రారంభించండి. ఇది పారసీక సరిహద్దులో గల ఒక సముద్ర తీర ప్రాంతము. ఇరాఖ్ నుండి భారత్‌కు, సింధ్‌కు వచ్చే వ్యాపార బృందములు మొట్ట మొదట ఇక్కడ అబ్లలోనే విడిది చేస్తాయి. దీనిని జయించుట గురించి రెండు కథనములు గలవు. ముస్లిములు దీనిని మొట్టమొదటి సారి హ॥జ్రత్ అబూబక్ర్ (రజి) కాలములో జయించినారు. కాని తర్వాత ఇది మరల ఈరానీయుల వశమైనది. హ॥జ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కాలములో ముస్లిములు పూర్తిగా దీనిని వశపరచుకొనిరి. అబ్ల యుద్ధ స్థితిగతులు ఇట్లు గలవు. జాతుస్సలాసిల్ యుద్ధము ముగిసిన తర్వాత హ॥జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) ఓటమికి గురై పారిపోతున్న ఈరానీయులను వెంబడించుటకు హ॥జ్రత్ ముసన్నను పంపిరి. వెంటనే హ॥జ్రత్ మాఖిల్ (రజి) ను అబ్లకు పంపిరి. అక్కడికి చేరుకొని శత్రువు సామాగ్రిని ఒక చోట చేర్చుము, ఖైదీలను బంధించుము. కావున మాఖిల్ (రజి) అక్కడికి చేరుకొని, శత్రువు సామాగ్రిని, ఖైదీలను జమ చేసిరి. మరొక కథనము ప్రకారము ఇది హ॥జ్రత్ ఉమర్ (రజి) కాలములో జయించబడినది.

అనంతరం మజార్ యుద్ధము గలదు. ఈ యుద్ధము హి॥జ్రి 12వ సం॥లో జరిగినది. హుర్ముజ్ జాతుస్సలాసిల్ యుద్ధములో హ॥జ్రత్ ఖాలిద్ (రజి)తో తలపడెను. సహాయము కొరకు వ్రాయగా చక్రవర్తి ఖారిన్ నాయకత్వములో అతని సహాయము కొరకు ఒక సైన్యమును పంపించెను. ఆ సైన్యము మజార్ ప్రాంతమునకు చేరుకుకోగానే హుర్ముజ్ ఓటమికి గురై హతమైనట్లు ఆ సైన్యమునకు తెలిసెను. హుర్ముజ్ సైన్యము పరాజయం పాలైన తర్వాత మజార్‌లో ఖారిన్‌తో కలిసెను. కావున అక్కడ వారు యుద్ధము చేయుటకు సంకల్పస్తు విడిది చేసిరి. ఖారిన్ ముందటి సైన్యమునకు ఖుబాజ్, అనూషజాన్‌ను నియమించెను. హ॥జ్రత్ ఖాలిద్ (రజి)నకు ఖారిన్ సమాచారము అందగానే బయలు దేరి మజార్‌లో అతని సైన్యమును ఎదురించుటకు చేరుకొనిరి. తమ సైన్యమును యుద్ధమునకు నిలబెట్టిరి. ఇరు పక్షములు చాలా ఆగ్రహము, కోపముతో వున్న స్థితిలో పోటీ మొదలయ్యెను. ఖారిన్ ఒంటరిగా పోటీ చేయుటకు

ముందుకు వచ్చెను. మరో వైపు హజ్రత్ ఖాలిద్ (రజి), హజ్రత్ మాఖిల్ బనిల్ ఆషా ముందుకు వచ్చిరి. ఇద్దరు అతని వైపు ముందుకు వెళ్లిరి. కాని మొదట హజ్రత్ మాఖిల్ (రజి) ఖారిన్‌పై దాడి చేసి అతనిని హతమార్చెను. హజ్రత్ ఆసిమ్ (రజి) అనూషజాన్‌ను, హజ్రత్ అదీ (రజి) ఖుబాజ్‌ను హత్య చేసిరి. ఈ ముగ్గురు నాయకులు హతమైనందున ఈరానీయులు ధైర్యము కోల్పోయి, మైదానము నుండి పోరిపోసాగిరి. ఈ యుద్ధములో పారసీకుల సైనికులు పెద్ద సంఖ్యలో హతమైరి.

వల్జ యుద్ధము కస్కర్ సమీపములో కుష్కి ప్రాంతములో హిజ్రి 12వ సం॥లో సిఫర్ నెలలో సంభవించినది. ఈరానీ ప్రభుత్వము ఈరాన్‌లో నివసించే క్రైస్తవుల ఒక పెద్ద తెగ బకర్ బిన్ వాయిల్ లోని ప్రముఖులను ఈరాన్ ఆస్థానమునకు పిలిపించుకొని ముస్లిములకు విరుద్ధంగా యుద్ధము చేయాలని ప్రేరేపించెను. అనంతరం ఒక సైన్యమును సిద్ధము చేసెను. దీని నాయకత్వము ఒక ఖ్యాతి గడించిన అశ్వరోహణుడు అయిన అన్జర్ జఘర్‌కు అప్పగించెను. ఈ సైన్యము వల్జ వైపు బయలు దేరెను. హీరా, కస్కర్ చుట్టు ప్రక్కల ప్రజలు, వ్యవసాయదారులు కూడ ఈ సైన్యములో పాల్గొనిరి. పారసీక సైన్యము వల్జలో గుమికూడుతున్నట్లు వార్త అందగానే వారిపై మూడు వైపుల నుండి దాడి చేయాలని హజ్రత్ ఖాలిద్ (రజి) సముచితంగా భావించిరి. ఇలా అకస్మాత్తుగా దాడి చేయడం వలన శత్రువు తీవ్ర ఆందోళనకు గురయ్యెను. వారు (రజి) తమ సైన్యమును తీసుకొని వల్జ వైపు బయలు దేరగానే శత్రువుల సైన్యము, దానికి సహకరించే పక్షములు ఎదురుదాడి చేసెను. భీకర యుద్ధము జరిగినది. వారు (రజి) ఇరువైపుల సైనికుల ద్వారా దాడి చేయుటకు దాక్కొని వుండిరి. దాక్కొని వున్న సైనిక బృందములు రెండు వైపుల నుండి శత్రువులపై దాడి చేసెను. ఈరానీయుల సైన్యములు పరాజయం పాలై పారిపోయెను. కాని వారు (రజి) ముందట నుండి దాడి చేయుటకు సిద్ధముగా వుండిరి. ఇరు సైనిక బృందములు వెనుక నుండి చుట్టుముట్టెను. శత్రువులు ఆందోళనకు గురైరి. తుదకు తమ సహచరుడు హతమైన విషయము కూడ తెలియకపోయేది. శత్రువుల సైన్యాధ్యక్షుడు ఓటమికి గురై చివరికి హతమయ్యెను. వ్యవసాయదారులతో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) వారి పద్ధతిలోనే వ్యవహరించిరి. అనగా వారిలో ఎవరిని హతమార్చలేదు. కేవలం యుద్ధ పిశాచీల సంతానమును, వారి సహాయకులను మాత్రమే బంధించిరి. దేశ సాధారణ పౌరులు పన్ను చెల్లించే విధంగా జిమ్మిగా మారాలని ఆహ్వానించిరి. ఈ ఆహ్వానమును వారు స్వీకరించిరి.

ఉల్లైస్ యుద్ధము హిజ్రి 12వ సం॥లో సిఫర్ నెలలో జరిగినది. తీవ్ర యుద్ధము నేపథ్యములో వివరములు ఇట్లు ప్రస్తావించబడ్డాయి. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) బాహ్య వస్తువులు సరిపోవని చూసి చాలా నిరాడంబరతతో చేతులు లేపి దుఆ చేసి ఇట్లు వేడుకొనిరి. ఓ అల్లాహ్! నువ్వు నాకు శత్రువులపై విజయము ప్రసాదించినచో నేను ఒక్క శత్రువును కూడ ప్రాణాలతో వదిలి పెట్టను. ఈ నది వారి రక్తముతో ఎర్రబడిపోవును. అనంతరం వారు (రజి) యుద్ధ పావులు కదుపుతు సైన్యమును కుడి ఎడమ నుండి ఈరానీ సైన్యము వెనుక నుండి దాడి చేయాలని ఆదేశించిరి. తద్వారా ఈరానీ సైన్యము చెల్లాచెదురైనది. వారు (రజి) ఇట్లు ఆదేశించిరి. శత్రువులను బంధించండి, ఎదురుదాడి చేసేవారిని తప్ప మరెవరిని హతమార్చకండి.

**ఖైదీలను హతమార్చి రక్తమమును నదిలో పడవేయు వాస్తవము:** హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లు వివరించిరి. తబ్రితో పాటు చాలా మంది చరిత్రకారులు ఇట్లు ప్రస్తావించారు. హజ్రత్ ఖాలిద్ (రజి) తమ దుఆలో చేసిన ప్రతిజ్ఞ ప్రకారము ఒక రోజు రాత్రి ఈ ఖైదీలను హతమార్చి నదిలో పడవేసిరి. తద్వారా నది నీరు ఎర్రబడాలని భావించిరి. దీని వలన ఈ నది నేటి వరకు నహ్‌రుద్దమ్ (రక్తపు నది) అని పేరు గాంచినది. ఇస్లామీయ యుద్ధములలో ప్రత్యేకంగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర కాలములో లేదా పవిత్ర ఖిలాఫత్ హయాంలో సంభవించిన యుద్ధములలో ఇలా జరగలేదు. ఖైదీలను ఇలా హత్య చేయలేదు. నిస్సందేహంగా ఈ యుద్ధములలో

వేలాది, లక్షల వరకు హతమైనట్లు తెలుస్తుంది. కాని వీరందరు రణరంగములో హతమైనారు. అందుకే ఇటువంటి సంఘటనలలో ఎంతో కొంత మేరకు అతిశయోక్తి కల్పితమైనట్లు తెలుస్తుంది. తద్వారా ఇస్లామీయ యుద్ధములు, హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) వ్యక్తిత్వంపై చాలా నీచమైన దాడులు చేయుటకు అవకాశములు లభించాలని లేదా యుద్ధములలో ముస్లిములు ఇంతటి హింసాత్మక పద్ధతిని అవలంభించారని నిందించుటకు సంకల్పించబడెను. వాస్తవము అల్లాహ్ తఆలాకు బాగుగా తెలుసు. ఇది కేవలం నిందారోపణ అని బాహ్యంగా స్పష్టమగుతుంది.

అఘ్మీషియా విజయము గురించి ఇట్లు ప్రస్తావన గలదు. అఘ్మీషియా అనేది ఇరాఖ్‌లోని ఒక ప్రాంతము. దీనిని హిజ్రి 12 సం॥ సిఫర్ నెలలో అల్లాహ్ తఆలా యుద్ధము జరగకుండానే జయింపజేసెను. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) ఉల్లైస్ విజయము పని ముగించుకున్న తర్వాత సన్నద్ధమై అఘ్మీషియా చేరుకొనిరి. కాని వారు అక్కడికి చేరుకోకముందే అక్కడి ప్రజలు దానిని విడిచి పెట్టి సవాద్‌కు పారిపోయిరి. ముస్లిములకు అఘ్మీషియాలో ఎంత వరకు శత్రువుల సామాగ్రి లభించినదనగా సాతుస్సలాలిస్ నుండి ఇప్పటి వరకు అంత లభించలేదు. ఉల్లైస్, అఘ్మీషియా విజయముల వార్త హజ్రత్ అబూబక్ర్ (రజి) మనూ అజల్ తెగలోని జందల్ పేరు గల ఒక వ్యక్తి ద్వారా హజ్రత్ ఖాలిద్ పంపిరి. అతడు వీర మార్గదర్శిగా పేరు గాంచెను. వారు హజ్రత్ అబూబక్ర్ (రజి) వద్దకు చేరుకొని ఉల్లైస్ విజయ శు భవార్త, శత్రు సామాగ్రి పరిమాణం, ఖైదీల సంఖ్య, ఐదవ భాగంలో లభించిన వస్తువులు, అద్భుతంగా పోరాడిన ముస్లిముల వివరములు, ప్రత్యేకంగా హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) వీర ఘన కార్యములను చాలా ఉత్తమ రీతిలో వివరించెను. జందల్ ధైర్యము, దృఢ సంకల్పము, విజయ వార్త వినిపించే పద్ధతి వారికి ఎంతగా నచ్చినదనగా ఖైదీలలోని ఒక బానిసరాలిని ఇవ్వవలెనని వారు (రజి) ఆదేశించిరి. ఆమెతో వారికి సంతానము కలిగెను. ఈ సందర్భంగా వారిట్లనిరి. ఇక ముందు స్త్రీలు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)లాంటి వ్యక్తులను పెట్టించలేరు.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమినుబిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్లిల్‌హు ఫలా హాదియలహు వనష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |